మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 18 డిసెంబరు 2024 పేజీలు 8

# రైతులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

## - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ ముడా చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజు, హన్వాడ మండలం

# కాంగి "రేసు" లో అరడజన్ నేతలు

- అగ్రనేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షణలు
- ఎవరికి వారుగా ప్రయత్నాలు
- ముగ్గురు ఎమ్మెల్యేలపై అనుచరుల ఒత్తిడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై నేతలు కన్నేశారు. పార్టీలోని సీనియర్ నాయకులు కూడా ఈ పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ డిసిసి పీఠంపై కూర్చోవలనే ఆకాంక్షతో ఎవరికి వారుగా ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. రేసులో అరడజన్ మంది నేతలు ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలపై వారి వారి అనుచరులు పదవి కోసం ఒత్తిడి పెంచుతున్నారు. అదే విధంగా అగ్రనేతల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షుడుగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసుదన్‌రెడ్డి కొనసాగుతున్నారు. ఈయన ఎమ్మెల్యే కావడంతో పాటు పదవి కాలం ముగుస్తుండడంతో డిసిసి అధ్యక్ష పదవి కోసం పలువురు నేతలు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులైన యస్. వినోద్ కుమార్, ఎన్‌పి వెంకటేష్, షిరాజ్ ఖాద్రి, జహీర్ అక్తర్, రబ్బాని, మరో నేత ప్రయత్నాలు చేస్తున్నారు. పిసిసి నాయకులు యస్. వినోద్ కుమార్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే యస్. సంపత్ కుమార్ ద్వారా డిసిసి అధ్యక్ష పదవికై ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. డిసిసి ప్రధాన కార్యదర్శి షిరాజ్ ఖాద్రి మహబూబ్‌నగర్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ ద్వారా పదవి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ఇద్దరి ఎమ్మెల్యేల మద్దతుతోపాటు జడ్చర్ల ఎమ్మెల్యే అనురుద్‌రెడ్డి మద్దతు కోసం కృషి చేస్తున్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ డిసిసి రేసులో ఉన్నారు. ఈయనకు జాతీయ స్థాయిలో ఎఐసిసి నాయకులు చల్లా వంశీచంద్‌రెడ్డి మద్దతు ఉండడంతో పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. యన్.పి. వెంకటేష్ బిసి సామాజిక వర్గం నుండి డిసిసి అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. మరో సీనియర్ నాయకులు రబ్బాని తనకున్న పరిచయాలు, మైనార్టీ సమాజిక వర్గం ఎక్కువగా మహబూబ్‌నగర్‌లో ఉండడం వల్ల తాను కూడా తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. సమావేశాల ముగింపు తర్వాత మంత్రివర్గ విస్తర్ణ ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మంత్రివర్గ విస్తర్ణలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరికి మంత్రి పదవి దక్కె అవకాశాలు ఉన్నాయి అని పార్టీలో చర్చ జరుగుతుంది. ఇవి అన్ని ముగిశాకే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎంపిక ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. ఎది ఏమైనా డిసిసి పీఠం ఎవరికి దక్కుతుందో ననే కాంగ్రెస్ నాయకులు ఎదురుచూపులు చూస్తున్నారు.







# పిడికిలి బిగించిన కంది రైతు...

# దిగొచ్చిన పేట మార్కెట్



## - రంగంలోకి ఆర్‌డిఒ రామచందర్ - క్వింటల్ కి 250 రూ,,లు పెంపు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదుట మంగళవారం రోజు రైతుల నిరసన చేపట్టారు. దాదాపు ఐదు గంటల పాటు రోడ్ పై నిరసన కార్యక్రమం చేపట్టారు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కందుల ధరల పై దళారి వ్యవస్థను రూపుమాపాలన్న రైతులు రైతు రాజ్యంలో రైతులకు మోసమే తప్ప లాభం లేదు అంటు పేట వ్యవసాయ మార్కెట్ కు వచ్చిన కందులకు ఒకేసారి ధరలు తగ్గించడంతో గిట్టుబాటు రేటు అందించాలని కోరుతూ రెండవ రోజు వ్యవసాయ మార్కెట్ ముందు రైతులు ఆందోళన చేపట్టారు. పలువురు మాట్లాడుతూ గత రెండు రోజుల కిందట ఉన్న ధరలకు నేటి ధరలకు 2500 నుండి 3000 వరకు ఒకేసారి ధర తగ్గించడం సమంజసం కాదన్నారు. టెండర్ రెండు గంటలకే రావాల్సి ఉండగా సాయంత్రం నాలుగు గంటల టెండర్లు రావడం లేదన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునేవారు లేరు. రోజు రోజుకు మార్కెట్లో దళారి వ్యవస్థ పెరుగుతున్న పట్టించుకునే వారు లేరన్నారు. ఒకే పొలంలో పండిన కంది పంటకు వేరు వేరు గ్రేడ్ వేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. రైతు రాజ్యంలో రైతులకు మోసం చేయడం తప్ప న్యాయం జరగడం లేదన్నారు. గిట్టుబాటు ధర విషయంలో న్యాయమైన ప్రకటన వచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు రోడ్డుపై రొట్టెలు పంచుకుంటూ గంటల కొద్దీ రోడ్డు పై బైఠాయించారు. కలెక్టర్ రావాలంటూ కట్టుబట్టడంతో చివరికి ఆర్డిఓ రామచందర్ రైతులతో మార్కెట్ ఏజెన్సీ అధికారులతో మాట్లాడి చివరికి క్వింటాల్‌కి250 రూపాయలు ధర పెంచడంతో రైతులు నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు. రైతులకు మద్దతుగా ప్రజా సంఘ నాయకులు రైతుసంఘంనాయకులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పరిశీలించారు. మంగళవారం గద్వాల్ మండలంలోని పూడూర్ శివారు లోని సర్వే నంబర్ 368లో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ యొక్క లోకేషన్ మ్యాప్‌ను పరిశీలించి, అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.కోర్టు నిర్మాణానికి సంబంధించిన రెండు వర్గాల న్యాయవాదుల నుంచి సమస్యలు విన్నారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలం, గద్వాల-కర్నూల్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నట్లు గుర్తించారు.కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి రహదారి కనెక్టివిటీని కూడా పరిశీలించి, ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మంచి రహదారి కనెక్టివిటీని నిర్మించవచ్చని పేర్కొన్నారు. రెండు ప్రదేశాలను పరిశీలించి, ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా ఉంచుకుని, కోర్టు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఇరు వర్గాల బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు సర్వే త్వరగా పూర్తి చేయాలి

## - విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని, సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం పెద్దమందడి మండలం, వెల్టూర్ గ్రామంలో జరుగుచున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్ళు పూర్తి చేయాలని ఆన్లైన్ లో డేటా నింపేటప్పుడు తప్పులు చేయవద్దని సిబ్బందిని సూచించారు. అనంతరం వెల్టూర్ లో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల సంఖ్య, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసారు. అనంతరం మహాత్మ జ్యోతిభా పులే బి.సి రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. మెస్ కమిటీ ఏర్పాటు చేశారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార నిల్వల స్టాక్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. భోజనం నాణ్యతతో పాటు మెనూ ప్రకారం చేసి పిల్లలకు వడ్డించాలని, పారులిశుద్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఇన్చార్జి ఎంపీడీఓ పుష్ప, ఉపాద్యాయులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జిల్లా సీఎం కప్ - 2024

## - క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, తో కలిసి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి జెండాను ఎగరవేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన, %చీఎఔ% విద్యార్థుల, క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

మిగతా 2లో

## రైతులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మహబూబ్ నగర్ మండలం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంబులయ్య, మూస నరేందర్, అన్వర్, కాడెం ఆంజనేయులు, పల్లి రవి, సుధాకర్, పాల సత్తి, రమేష్ నాయక్, కిషన్ పవార్, వర్ధ భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా సీఎం కప్ - 2024

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను తేది 17-12-2024 నుండి 20-12-2024, వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 20 మండలాలు ,4 మునిసిపాలిటీల నుండి క్రీడా కారులు పాల్గొనడం జరిగిందన్నారు. క్రీడాకారులకు జిల్లా నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నాగర్ కర్నూల్ ఊరుకొండ జట్ల మధ్య టాస్ వేసి ఖో ఖో పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మాట్లాడుతూ గ్రామీణ మండల స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో జిల్లా ఖ్యాతిని పెంపొందించాలని అధిక మొత్తంలో జిల్లాకు పథకాలు సాధించి పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్, డి వై ఎస్ ఓ సీతారాం నాయక్, డిఎస్పి శ్రీనివాసులు, వివిధ క్రీడా అసోసియేషన్ నాయకులు, పీఈటీలు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలకు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శివ,రాఘవేందర,జశ్వంత్,చైత్రలు సీఎం కప్ రాష్ట్రస్థాయి"బేస్ బాల్"పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులను పిఈటి మేరీ పుష్ప, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు,విద్యార్థులు అభినందించారు.

## నర్సరీ పనులను పరిశీలన డీఆర్డీవో చిన్న ఓబులేష్

**చారకొండ: మేజర్ న్యూస్ :** నర్సరీల్లో మొక్కలు పెంచే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డీఆర్డీవో చిన్న ఓబులేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సిరసనగండ్ల, రామచంద్రాపురం గ్రామాల్లో ఎంపీడీవో కలిసి డీఆర్డీవో చిన్న ఓబులేష్ పర్యటించి నర్సరీలో జరిగే పనులను పరిశీలించారు. ఈసందర్భంగా డిఆర్డిఓ చిన్న ఓబులేష్ మాట్లాడుతూ నర్సరీ పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా పనులను వేగవంతం చేయాలని నిర్వహకులకు సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎవెన్యూ ప్లాంటేషన్ను మరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, ఏపీవో లక్ష్మయ్య, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీయూకు పీజీపీఈసెట్ నిర్వహణ అప్పగింత

**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా విభాగానికి సంబంధించిన వివిధ సెట్‌ల నిర్వహణను ఆయా యూనివర్సిటీలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి అప్పగించింది. పాలమూరు యూనివర్సిటీకి పీజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్ నిర్వహణను అప్పగించింది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జీ ఎన్ శ్రీనివాస్ మంగళవారం మాట్లాడుతూ ,యూనివర్సిటీకి తొలిసారిగా పీజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహణ అప్పగించడం గర్వకారణం అని,తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కిష్టా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ పోరాట యోధులు దర్గా నాయక్



**పాలమూరు మేజర్ న్యూస్:** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్టు కామ్రేడ్ దర్యా నాయక్ సంతాప సభ మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కొనియాడారు. వీర తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని, మహాత్తరమైన పోరాటంలో మట్టి మనసులను ఏకం చేసి ఎర్రజెండా చేత పట్టించి పోరాటంలో పాల్గొన్నారని. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, కెవిపియస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య, జిల్లా నాయకులు కే ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు నందు, ప్రవీణ్, వంశీ, ఆంజనేయులు, భాస్కర్ పాల్గొన్నారు.

## సందీప్ కుమార్ మక్తల్‌ను కలిసిన మద్దూరు యువ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాద్ టీహబ్‌లో సందీప్ కుమార్ మక్తల్‌ను ప్రత్యేకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రవి కుమార్ అడ్వకేట్ మాట్లాడుతూ సందీప్ కుమార్ మఖ్తలా నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం చెందిన వ్యక్తి ,సందీప్ కుమార్ సుమారుగా 63 దేశాల్లో ఐటీ కంపెనీలకు భాగస్వామిగా ఉండీ నారాయణ పేట జిల్లా కు ఉపాధి కల్పిస్తున్నారని. గతంలో మక్తల్ నియోజకవర్గం చెందిన లింగప్ప అనే వికలాంగుని ఆలోచన విధానాలు గమనించి ప్రత్యేక క్రికెట్ పోటీల్లో పాడి చేయించడం జరిగిందని గుర్తు చేశారు.సందీప్ కుమార్ మఖ్తలా హైదరాబాద్ టీ హబ్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు ఈయన సుమారుగా 2000 మంది విద్యార్థులకు విద్యను అందించడంలో సహాయపడుతున్నాడని తెలిపారు. గూళ్ళ పురుషోత్తం, రామకృష్ణ,రెడ్డి రఘు యాదవ్, కడప పులివెందుల నియోజకర్గం నరేందర్ రెడ్డి, మరికల్ పటేల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి నరేష్



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి నరేష్ తెలిపారు. మంగళవారం కేశావా పూర్ గ్రామ పంచాయతీలో ఉన్న దళిత వాడలో వున్న అర్హులైన వారిని కమిటీ ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సమక్షంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు చందు, మైభాన్న, వడన్న, ట్రాక్టర్ మో గు ల్లయ్య పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంక పరచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు రిమాండ్‌కు తరలింపు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తేదీ 15.12.2024 మధ్యాహ్నం 2 గంటల సమయంలో లింగాల రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రాగా డ్యూటీలో ఉన్న రేణయ్య పోలీస్ కానిస్టేబుల్ తెలకపల్లి అక్కడ చేరుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేయుచుండగా తెలకపల్లి గ్రామానికి చెందిన రజనీకాంత్ తండ్రి ఎల్ల స్వామి మరియు కొంగరి జయప్రకాష్ తండ్రి లక్ష్మయ్య ఇద్దరు కలిసి డ్యూటీలో ఉన్నటువంటి కానిస్టేబుల్ తో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంక పరిచినందుకు కానిస్టేబుల్ యొక్క పిర్యాదుతో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఉన్న ఇద్దరు వ్యక్తులను ఈరోజు రిమాండ్ కు తరలించనైనది.

## పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవలు విజయవంతం

### - మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**మఖ్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు విజయవంతం కావడంలో సహకరించిన మున్సిపల్ శాఖ, పోలీసు శాఖ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ, వైద్యారోగ్య శాఖ, రవాణా శాఖ, రెవిన్యూ శాఖ, దేవాదాయ శాఖ, ఇతర శాఖల అధికారులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు, స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిల పక్ష నాయకులు,జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

## ఓయూ విద్యార్థి అరెస్టు



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం విడుదల చేయాలని వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్నికి పిలుపునివ్వడంతో మంగళవారం మండలంలోని కున్సి గ్రామ ఓయూ విద్యార్థి నాయకులు భీమ్ ను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆనంతరం భీమ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, ప్రభుత్వం విడుదల చేయక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి లేదని ఆరోపించారు. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ ల బకాయిలను తక్షణమే ప్రభుత్వం విడుదల చేసి విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్భాటాలు, విజయోత్సవాలంటూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న సర్కార్ బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులతో చెలగాట మాడటం సరైనది కాదన్ని మండిపడ్డారు. పెండింగ్ బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం ఆగదని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఎకర చోప్పున రూ 15 వేలు ఏడాదికి ఇస్తామన హామీ అమలు చేసి వెంటనే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని ఆరోపించారు.

## పేట మార్కెట్ దళారి వ్యవస్థపై విచారణ జరిపించాలి

### -కమీషన్ల కోసం సిండికేట్‌గా మారి రైతులను మోసం చేస్తరా?

### -రైతులకు అన్యాయం జరుగుతుంటే జిల్లా కలెక్టర్ ఎం చేస్తున్నరు?

### -బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట వ్యవసాయ మార్కెట్ లో రైతులను మోసం చేస్తున్న దళారి వ్యవస్థపై తక్షణమే విచారణ జరిపి, దళారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం నారాయణ పేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు అధికార పార్టీ నాయకులు సిండికేట్ గా మారి వారి కమీషన్ల కోసం రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ఒక్కరోజు వ్యవధిలోనే కందులకు 2000 వేల ధర తగ్గడం వెనక మతలబు ఏంటన్నారు? రైతులకు అన్యాయం జరిగి రొడ్డెక్కితే జిల్లా కలెక్టర్ గారు ఏం చేస్తున్నరని ప్రశ్నించారు.మార్కెట్ కమిటీ లో అధికార పార్టీ నాయకుల సిండికేట్ వ్యవహారాలపై కూడా విచారణ జరిపించాలన్నారు. రైతులకు తక్షణమే గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల ఆందోళన కార్యక్రమాలకు బీఎస్పీ పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు.

## నాగసానిపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిర కార్యక్రమం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగపురం మండల కేంద్రంలోని నాగసానిపల్లి గ్రామంలో మంగళవారం తెల్లని మరియు నల్లని పశువులలో ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స మరియు పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ స్వాతి మాట్లాడుతూ చలికాలంలో సంతానోత్పత్తి పశువులకు గర్భధారణ పరీక్షలు చేసినచో అవి తొందరగా ఎదకు వస్తావని మరియు ఈ పరీక్షలలో గర్భకోశ వ్యాధులను కూడా గుర్తించవచ్చు కావున పాడి రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 67 పశువులకు గర్భధారణ పరీక్షలు మరియు 25 దుడల్లో నట్టల నివారణ మందు తాగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ స్వాతి , మరియు పెబ్బేరు, పానగల్ పశు వైద్యులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సురేష్, హాబీబ్ , లలిత జె వి వో, జయసింహ గోపాలమిత్ర సూపర్వైజర్ , గోవిందు గోపాలమిత్ర , సురేష్ ,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను బేడీలు వేసి తీసుకెళ్లడం అమానుషం : మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** లగచర్ల రైతులను బేడీలు వేసి దోషులను తీసుకెళ్లినట్టు తీసుకెళ్లడం అమానుషమని లగచర్ల రైతుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నేతలతో కలిసి మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పైన అమాయక ప్రజల పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని రజాకర్ల పాలనను తలపిస్తుందని ఎద్దేవా చేశారు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు సహకరించిన ఆశా కార్యకర్తల అంగన్వాడీ కార్యకర్తల పైన పోలీసులు నాటి చార్జీలు చేయడం హేమ మైన చర్య అని విమర్శించారు ఎన్నికలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేట్టుకోలేకపోయిందని రెండు లక్షల రుణమాఫీని చేస్తామని ప్రగల్బాలు పలికిన రేవంత్ ప్రభుత్వం రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని రైతు భరోసా సైతం నిలిపివేశారని విమర్శించారు వెంటనే లగాచర్ల రైతుల పైన బనయించిన కేసులను తొలగించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సమితి మండల అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు లక్ష్మయ్య తిరుపతిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు వరదాచారి నట్టల బాలస్వామి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

### - కుందా మల్లికార్జున్ డిమాండ్



**అచ్చంపేట. మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండిరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వ నికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అచ్చంపేట ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణ కి మంత్రి పదవి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉంటూ నాలుగు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారని, అని అచ్చంపేట లో 50 వేల భారీ మెజార్టీ తో గెలిచిన ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణకు తప్పకుండా మంత్రి వర్గంలో చోటు కల్పించాలి అని అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత లేకుండా చూడండి

### - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసిస్టుల సమీక్షా సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షాసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి హాజరై ఫార్మసిస్టులు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత లేకుండా చూడాలని, ఆన్లైన్‌లో మెడిసిన్ అప్డేట్స్ ఎప్పటికప్పుడు చేసుకోవాలని, అవసరమైన మందులను సబ్ సెంటర్లకు పంపిణీ చేయాలన్నారు. జిల్లా సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌కు ఎప్పటికప్పుడు ఇండెంట్ పెట్టి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ డి ఎమ్ ఎచ్ ఓ లు డా.వెంకట్ దాస్ మరియు డా. తారా సింగ్, జిల్లాలోని అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల ఫార్మసీస్ట్ లు పాల్గొన్నారు.

## లగచర్ల రైతన్నలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా, రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు మనోహర్ ప్రసాద్, రమేష్ రావు, పార్టీ నాయకులు అమీనోద్దీన్, బండపల్లి వెంకటయ్య, శంకర్ మాదిగ, మాధవాచారి, గాలిగూటి జగదీష్, అజ్జు, రవినాయక్, దేవా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మంగళవారం పోలీసు కవాతు మైదానంలో జిల్లా పోలీసు సిబ్బందికి, కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోన్-7 జోగులాంబ డిఐజి ఎల్.ఎస్.చౌహన్, హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో హాస్పిటల్ వైద్యులు ఆరోగ్య నిపుణులు పాల్గొని, పోలీసు సిబ్బందికి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా, రక్తపోటు, షుగర్, హృదయ సంబంధిత పరీక్షలు, 2డి ఈకో, ఇసిజి, వంటి పరీక్షలను ఉచితంగా సేవలను అందించారు. ఆరోగ్య సమస్యలపై పరిష్కార మార్గాలను సూచించడంతో పాటు అవసరమైన వైద్య సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా డి ఐ జి ఎల్.ఎస్.చౌహన్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడినది. ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు తమ ఆరోగ్యంపై తగినంత శ్రద్ధ పెట్టుకోవాలి, కావున ఇలాంటి ఆరోగ్య శిబిరాలు వారికి బాగా ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు. అలాగే, ఆరోగ్య శిబిరం నిర్వహించిన కేర్ హాస్పిటల్ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తు, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహిస్తే తమ ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సిబ్బంది కోసం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి సిబ్బందిని బృందాన్ని అభినందిచారు. ఈ పరీక్షలతో పాటు ఆయా వైద్య నిపుణులు ప్రతి పోలీసు సిబ్బందికి వారి ఆరోగ్య స్థితిని వివరించి, తగిన సలహాలు, మార్గదర్శకాలు అందజేశారు. ఆహారపు అలవాట్లు, రోజువారీ వ్యాయామం, ఒత్తిడి నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, పోలీసు సిబ్బందిని మరింత ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సూచనలు ఇచ్చి, ఆరోగ్యశీలమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి, అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణా రెడ్డి, కేర్ హాస్పిటల్ డాక్టర్లు ప్రణీత్, కార్డియాలజిస్ట్, విశ్వనాథ్, ఆర్థో సర్జన్, జ్యోతి, ఆంకాలజీ, సందేశ్, న్యూరో ఫిజిసియన్ ఇతర పోలీసు సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార శాఖ బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

### - మీడియా అక్రిడిటేషన్ కమిటీల్లో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలి

### - జాతీయ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు



**అచ్చంపేట :** తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ జారీ చేసే ప్రకటనలలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కింద బడ్జెట్ను కేటాయించి, ఎస్సీ,ఎస్టీ పత్రికలను ప్రోత్సహించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ అంబేద్కర్ మీడియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అలాగే రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ లో కూడా డిప్యూటీ డైరెక్టర్ చరణ్ దాసుకు ఫిర్యాదు అందజేశారు. ఈ ఫిర్యాదులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మీడియా కమిటీల్లో, అలాగే అక్రిడిటేషన్ కమిటీలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు ప్రాతనిధ్యం కల్పించాలని కోరడం జరిగిందని. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 46 లో సూచించినట్లు " ప్రభుత్వం బలహీన వర్గాలు, ఎస్సీ ఎస్టీల విద్యకు సంబంధించి, ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి విశేష శ్రద్ధతో పనిచేయాలని, అన్ని రకాల దోపిడీల నుండి ఆయా వర్గాలను రక్షించాలని" సూచిస్తుంది. ఈ నిబంధన ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరడం జరిగిందని,అలాగే రాజ్యాంగంలోని 16వ భాగం ఆర్టికల్ 335 ప్రకారం " యూనియన్ లేదా రాష్ట్ర సర్వీసులు, మరియు పోస్టులను నియామకం చేయుటలో ఎస్సీ, ఎస్టీ తెగల వారి దరఖాస్తులను పరిగణంలోకి తీసుకోవాలని" సూచిస్తుందని . ఈ మేరకు తెలంగాణ మీడియా అకాడమీ ని కూడా విచారణ చేయాలని కోరడం జరిగింది. అలాగే త్వరలో జాతీయ ఎస్టీ కమిషన్ ను కూడా కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ మూడవత్ రాములు, జర్నలిస్టులు శాంతయ్య, ధర్మానాయక్, జర్నలిస్టులు సాయిరాజ్, జగదీశ్వర్ తోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్‌గా జడ్చర్ల..మండలంగా కొల్లూరు

### - ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో కోరిన అనిరుధ్ రెడ్డి - పరిశీలిస్తామని హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** జడ్చర్ల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత ఎమ్మెల్యే జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా చేస్తామని ప్రతిసారి ఎన్నికల్లో హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత తన హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో అనిరుధ్ రెడ్డి కూడా మాట్లాడారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ చేయాలని స్థానిక ప్రజలు ఎప్పటి నుంచో ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారని చెప్పారు. ఇదివరకు ఉన్న ఎమ్మెల్యే కూడా జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా చేయిస్తామని హామీ ఇచ్చినా మాట నిలుపుకోలేదన్నారు. తెలంగాణా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మోస్ట్ హ్యాపెనింగ్ ప్లేస్ జడ్చర్ల అని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ గా చేయడానికి జడ్చర్లకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ తో పాటుగా కొల్లూరును కొత్త మండలంగా చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమాధానమిస్తూ, గత ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్లు, మండలాల్లో ఇప్పటి వరకూ అవసరమైన సిబ్బంది సౌకర్యాలను ఏర్పాటు చేయలేదని తెలిపారు. అయితే శాసనసభ్యులు కోరిన రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు విషయంగా అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకొని, వాటిని ఏర్పాటు చేయడానికి ఫీజుబులిటీ ఉన్న పక్షంలో ఎలాంటి భేషజాలకు పోకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పటిష్టతలో యువత భాగస్వాములు కావాలి

### - కాంగ్రెస్ పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు



**లింగాల,మేజర్ న్యూస్:** సమాజానికి మార్గదర్శకులైన యువత కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో భాగస్వాములు కావాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శివ ను అవుసలికుంట గ్రామంలోని తన స్వగృహంలో రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ సారథ్యం లోని కాంగ్రెస్ పార్టీ యువతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ వారి ఎదుగుదలకు చేయూత నందిస్తున్నదని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అంకితభావంతో పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం గతంలో యువజన కాంగ్రెస్ లో పని చేసిన వారేనని గుర్తు చేశారు. యువతకు అండగా నిలిచి వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువతను ఆహ్వానించారు. పేదరికాన్ని నిర్మూలిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని రంగాల సమగ్ర అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి చెందుతున్నదని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో యువత విస్తృతమైన ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగు వర్గాల చెంతకు చేర్చుతూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే వారిని ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు ఆశీస్సులు, అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగమైన యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ అన్నారు. తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరావు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, బాలరాజు గుత్తి వెంకటయ్య,నందిని తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టాలి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ జాగృతి సేన మండల నాయకులు డిమాండ్ చేశారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన మండల నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రానికి 3000 ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. రాజకీయాకులకు తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు వర్తింపజేయాలని కోరారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో అసంపూర్ణంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇల్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ఇంటిస్థలం లేని నిరుపేదలకు అందివ్వాలని అన్నారు. పట్టణ అధ్యక్షులు శివరాములు, మండల నాయకులు కట్ట మురళి, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్ రాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, ధర్మసమాజ్ పార్టీ నాయకులు రంగయ్య, గొల్లపల్లి యాదయ్య, నాగేష్, జహంగీర్ పాల్గొన్నారు.

## వాలంటీర్స్ సేవాతత్పరత కలిగి ఉండాలి
### - ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా ప్రవీణ



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూర్ విశ్వవిద్యాలయం పీ జి కాలేజీ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ -9 ఆధ్వ ర్యంలో మంగళవారం పీయూ కన్వెన్షన్ హాల్ పరిసర ప్రాంతాలలో 7 రోజుల శీతకాల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా కోఆర్డినేటర్ డా ప్రవీణ హాజరై, వాలంటీర్స్ సేవా తత్పరత కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ డా చంద్రకిరణ్ ,వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య ,ప్రోగ్రాం అధికారి డా అర్జున్ కుమార్ ,అధ్యాపకులు గాలేన్న పాల్గొన్నారు.

## బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు నియామకం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో బిజెపి. పోలింగ్ అధ్యక్షులకు నియామకం జరిగిందని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం రోజు అలంపూర్ లోని హరిత టూరిజన్లో ఏర్పాటుచేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో పట్ల అసంతృప్తితో ఉన్న రాష్ట్ర ప్రజలు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుందని, మొన్నటి జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 36% ఓట్లు, 46 అసెంబ్లీ స్థానాలలో భారతీయ జనతా పార్టీకి మొన్న జరిగినటువంటి పార్లమెంటు ఎన్నికల్లో ముందంజలో ఉండటమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు సంవత్సరం గడిచిన చేయలేకపోయిందని మోసపు హామీలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తరిమికొడతారని దానిలో భాగంగా ఈరోజు అలంపూర్ మండల కేంద్రంలో విచ్చేసి పోలింగ్ బూత్ అధ్యక్షులు నియమించడం జరిగిందన్నారు. అతి త్వరలో మండల అధ్యక్షులు అదేవిధంగా జిల్లా కమిటీలు ఉంటాయని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేకే .రెడ్డి, బీజేవైఎం. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ శర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, నాగమల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వర్, రాము నాయడు, లక్మన్ నాయుడు, శరత్, సుధాకర్ యాదవ్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు : మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారం సర్వేలో పాల్గొని సర్వే పారదర్శకంగా ఉండాలని సర్వే అధికారులకు సూచించారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూస్తామని దామోదర్ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఏలేషా, శ్రీధర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సీనియర్ సిటిజన్లు సమాజానికి మార్గదర్శం : మహబూబ్‌నగర్ ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.జానకి హాజరై ఈ సంధర్భంగా మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు సమాజానికి అమూల్యమైన సేవలు అందించారని, వారి అనుభవం, జ్ఞానం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఎలాంటి సమస్యలైనా వారు నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని సూచించారు. సమాజంలో సీనియర్ సిటిజన్లకు గౌరవం, ఆదరణ కల్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పెద్దల అనుభవం, జ్ఞానం సమాజానికి మార్గదర్శకంగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ కట్టుబడి ఉన్నాయని తెలిపారు. సీనియర్ సిటిజన్లు ఎలాంటి సమస్యలైనా ఎదుర్కొంటే, పోలీస్ శాఖ వారికి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. సమాజంలో సీనియర్ సిటిజన్లకు గౌరవం, ఆదరణ కల్పించడానికి యువత ముందుకు రావాలని, వారి అనుభవాలను పంచుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ కొంత మంది సీనియర్ సిటజన్ లకు శాలువ కప్పి మెమొంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారులు, యూనియన్ కార్యదర్శి వరప్రసాద్ , తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సాయిలు గౌడ్, ప్రెసిడెంట్ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్, రాజయ్య, వైస్ ప్రెసిడెంట్ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్, జగపతి రావు, ప్రెసిడెంట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, రాజేందర్ రెడ్డి, %చీ+ాం% మాజి ప్రెసిడెంట్, ఇతర తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ మెంబర్స్, ఇతర సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## శ్రీశైలం నిర్వాసితులకోసం న్యాయపోరాటం..

### - శ్రీశైలం నిర్వాసితుల సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాలి - బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతి పత్రం

### - బిజెపి రాష్ట్ర నాయకులు ధారసింగ్



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం జరగాలని వారికి న్యాయం జరిగేందుకు పార్లమెంటులో ప్రస్తావించాలని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ ఢిల్లీలో కలవడం జరిగింది. ఆయనతో మాట్లాడుతూ 1986 లో వచ్చిన 98 జీవో,2014 లో వచ్చిన 68 జీవో ప్రకారం ఉద్యోగాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ ఎక్కువ శాతం మందికి ఇవ్వక పోవడంతో న్యాయ పోరాటం చేస్తున్నామని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వారికి 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోర్టు ఆర్డర్ ఇచ్చినట్లు ఇరిగేషన్ శాఖలో లస్కర్ మరియు, హెల్పర్లుగా 1878 పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున అట్టి పోస్టులలో 50 శాతం పోస్టులు తప్పనిసరిగా ఇవ్వాలని ఇటీవల హైకోర్టు తీర్పు ప్రకారం వారికి ఉద్యోగాలు కల్పించాలని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఈటెల రాజేందర్ జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టు తీర్పు ప్రకారం వారికి ఉద్యోగాలు కల్పించాలని ఎనిమిది వారాల్లో దీనిపై నిర్ణయం తీసుకోవాలని వారికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ ఉద్యమిస్తుందని ఆయన కలెక్టర్కు సూచించారు త్వరలో వనపర్తి జిల్లా అదే విధంగా చిన్నంబావి మండలంలో పర్యటించాలని ఈటల రాజేందర్ ను రాష్ట్ర నాయకుడు ధారాసింగు కోరడంతో త్వరలోనే వస్తానని కార్యక్రమ ఏర్పాట్లు చేసుకోమని అన్నారు.

## కోయిల్‌కొండలో... మళ్లీ ఇసుక డంపులు

### - మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన.. మారని మాఫియా తీరు
### - సూరారం చిన్నవాగు నుంచి ఇసుక అక్రమ డంపింగ్
### - 20 నుంచి 30 బెంజ్‌ల ఇసుక నిల్వలు - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** కోయిల్ కొండ మండలంలో ఈనెల 13న మైనింగ్, పోలీస్, రెవిన్యూ సిబ్బంది ఇసుక డంపులను సీజ్ చేసి వారం రోజులు గడవక ముందే, మళ్లీ నేడు మంగళవారం దాదాపు 20 నుంచి 30 భారత్ బెంజ్ ల ఇసుకను సూరారం గ్రామ శివారులో గల ఎస్ సి కాలనీ హనుమాన్ టెంపుల్ కొట్టంగట్ట వద్ద అక్రమంగా నిలువ చేసిందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం నేనుసైతం స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక డంపులను సిజ్ చేసి వారం రోజులు గడప ముందే మళ్ళీ కోయిలకొండ మండలం సూరారం గ్రామ శివారులో ఎస్సీ కాలనీ కొట్టం గుట్ట వద్ద చిన్నవాగు నుండి దాదాపు 20 నుంచి 30 భారత్ బెంజ్ లో ఇసుకను ఇసుక మాఫియా అక్రమంగా నిలువ చేసిందని ఆయన తెలిపారు. ఈ ఇసుకను మంగళవారం రాత్రికి అక్రమంగా తరలించేందుకు ఇసుక మాఫియా ప్రయత్నం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇసుక డంపులను సీజ్ చేయడమే కాకుండా, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇసుక మాఫియాపై వాల్టా చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయమై మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వెంటనే జోక్యం చేసుకొని ఈ ఇసుక మాఫియాపై వాల్టా చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇంకొకసారి ఇసుకను అక్రమ రవాణా చేసేందుకు సాహసం చేయకుండా ఇసుక మాఫియాపై, క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ఆర్ఆర్ చట్టం కింద డబ్బులను రికవరీ చేయాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు.

## సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా తరగతి గదిలో బోధన జరగాలి

### - తరగతి గదిలో ఉపాధ్యాయుడి బోధన ప్రవర్తనను బట్టే విద్యార్థుల విద్యా ప్రమాణాలు ముడిపడి ఉంటాయి

### -డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సైన్స్, గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలో పట్టు ఉన్నప్పుడే సాంకేతిక ప్రగతి సాధ్యపడుతుందని అందుకు అనుగుణంగానే బయో సైన్స్, ఫిజికల్ సైన్స్, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా ప్రయోగాలతో విద్యాబోధన జరగాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ అకాడమీ మరియు టెక్ మహేంద్ర వారు సంయుక్తంగా నిర్వహించిన జీవశాస్త్ర మరియు భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమాన్ని నవంబర్లో ఐదు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న సైన్స్ ఉపాధ్యాయులకు మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో 73 మంది సైన్స్ ఉపాధ్యాయులకు తరగతి గదిలో వినియోగించే సైన్స్ కిట్లు పంపిణీకి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ..... సైన్స్ ఉపాధ్యాయులు ప్రయోగ కృత్యంతో బోధిస్తే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ఉంటుందని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని బావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు. సైన్స్ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పట్ల జిజ్ఞాసను సైన్స్ అధ్యాపకులే పెంచాలన్నారు. విద్యార్థులలో మేధస్సును పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడి భోధన ప్రవర్తనను బట్టి విద్యార్థుల విద్య ప్రమాణాలు ముడిపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, శోభారాణి జీవశాస్త్ర ఫోరం సభ్యులు శేఖర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి ఎఫ్ పి ఎస్ టి సభ్యులు నాగరాజు కృష్ణారెడ్డి సైన్స్ అకాడమీ సభ్యులు సత్యానంద్ రేవతి అమీర్ మరియు వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ లెవెల్ టాలెంట్ టెస్ట్



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు స్కూల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఈర్లదిన్నె, నందిమల్ల, మస్తీపూర్, నాగల్ కడుమూర్, అమరచింత లోని పదవ తరగతి విద్యార్థులు ఈ టాలెంట్ టెస్టులో పాల్గొన్నారు. ఈ పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా, మండల స్థాయిలో జరుగు ఈ టాలెంట్ టెస్టులో పాల్గొనుచున్నారని ఉపాధ్యాయులు అగ్రిప్ప, అనురాధ లు తెలిపారు.

## శరీరానికి ఆహారం ఎంత ముఖ్యమో – ఆరోగ్యానికి యోగ అంతే ముఖ్యం




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శరీరానికి ఆహారం ఎంత ముఖ్యమో ఆరోగ్యానికి యోగ అంతే ముఖ్యమని ఆర్డిఓ, రామచంద్రరావు, ఎంఈఓ బాలాజీ లు అన్నారు. సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా రెండవ రోజు యోగ,కిక్ బాక్సింగ్, జూడో మరియు బ్యాడ్మింటన్ పోటీలను మంగళవారం స్థానిక సిటిజన్స్ క్లబ్ ఆవరణలో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కు యోగాలో ప్రత్యేకమైనటువంటి స్థానం ఉందన్నారు.యోగా వలన మానసికంగా ఆత్మవిశ్వాసము కలిగి ఉంటారన్నారు.దీనిని సాధన చేయటం వలన ఏకాగ్రత అనేటటువంటిది పెంపొందించబడుతుందన్నారు. ప్రతి విద్యార్థి యోగాసనాలలో పాల్గొని చదువుపై కూడా ఏకాగ్రతను పెంచుకోవాలన్నారు. ప్రతిరోజు మీ మీ ఇళ్లలో కూడా యోగను సాధన చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, ప్రవీణ్ కుమార్,సురేష్,రిటైర్డ్ పిఈటి నర్సింలు,నానక్ రాం, వ్యాయామ ఉపాధ్యాయులు పేట టీ ఎస్ అధ్యక్షులు వెంకటప్ప, రత్నయ్య, వెంకటేష్,సాయినాథ్, కతలప్ప, రాజశేఖర్, పారిజాత, రవికుమార్,రామకృష్ణ రెడ్డి, రాధిక, కృష్ణవేణి, రూప, రాజేశ్వరి, మీనా కుమారి, బసంత్ రెడ్డి బాలరాజ్ విద్యాసాగర్, రాజేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేరడగం శ్రీ మఠంలో జరిగే జాతర మహోత్సవ కార్యక్రమానికి సుత్తూరు మఠం పీఠాధిపతికి ఆహ్వానం



**మాగనూరు మేజర్ న్యూస్ :** నేరేడగం శ్రీ మఠంలో మార్చు 16,17,18 తేదీలో ప్రవచనము వివిధ రంగంలో సాధన చేసిన సాధకులకు సన్మాన కార్యక్రమం ఉచిత సామూహిక వివాహ కార్యక్రమాలు ఆరోగ్య తపాసన రక్తదాన శిబిరం 1111 మంది ముత్తైదలకు ఓడి నింపే కార్యక్రమం గోశాల భవన ఉద్ఘటన మరియు గోపూజ కార్యక్రమం అనాథ శరణాలయ భవన ఉద్ఘటన జరిగే మహాతపస్వి శ్రీ సిదలింగ మహా స్వాముల వారి జాతర మహోత్సవము మరియు శ్రీ మఠం మూడవ పీఠాధిపతి సిద్ధలింగ మహాస్వామి వారి 60వ పుణ్యారాధన సమారంభ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మైసూరు ప్రాంతం శ్రీ.మన్మహారాజ నిరంజన జగద్గురు శివరాత్రి దేశి కేంద్ర మహా స్వాముల వారిని మఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ స్వాముల వారు కలిసి శ్రీమఠం లో జరిగే కార్యక్రమంలో పాల్గొని భక్తుల్ని ఆశీర్వదించాలని కోరారు. శ్రీమఠంలో జరిగే కార్యక్రమంలో తెలుసుకొని చాలా సంతోష వ్యక్తపరుస్తూ కార్యక్రమం విజయవంత జరగాలని ఆశీర్వదిస్తూ పాల్గొంటానని అన్నారు. కార్యక్రమంలో భైలవంగల ప్రభు నీలకంఠ స్వామీజీ, ఎద్దుల దొడ్డి మహాలింగ స్వామీజీ, మాదన హిప్పరగి శివలింగ స్వామీజీ, బలగానూర్ సిద్ధ బసవ స్వామీజీ, కల్లూరు శంబులింగ స్వామీజీ ,పసుపేటే సిద్ధలింగ స్వామీజీ పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల సమస్యల కోసం కృషి చేస్తా : సంఘం నూతన అధ్యక్షులు ఆనంద్





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యుల సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఆర్ఎంపి, పి.ఎం.పి రాజాపూర్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు ఆనంద్ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ఎంపీ డాక్టర్లు కొన్ని సమస్యల విషయమై ఇబ్బందులు పడుతున్నారని.. స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ సహకారంతో ఆర్ఎంపీ, పి.ఎం.పి వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయునట్లు ఆనంద్ పేర్కొన్నారు. రాజాపూర్ మండల అధ్యక్షులుగా సహకరించిన ప్రతి ఒక్క ఆర్ఎంపీ డాక్టర్లకు ఈ సందర్భంగా ఆనంద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాజాపూర్ మండలంలో సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వెయ్యనున్నట్లు ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం వైస్ ప్రెసిడెంట్ రాజారాం నాయక్ , ప్రధాన కార్యదర్శి ఎండి షా అలీ, కోశాధికారి చంద్రమౌళి గౌడ్, రామకృష్ణయ్య, నేహమాన్ , శ్రీనివాస్, రాథోడ్, వీరాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య,ఎండి రావూఫ్ ,వీరాంజనేయులు, శ్రీధర్ రెడ్డి, సువర్ణ, శ్రీనివాస్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణ భూమి పూజ





**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** త్రిదండి దేవనాథ రామానుజ జిఅర్ స్వామీజీ అమ్రాబాద్ మండలంలో పర్యటన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ వారి కమలాల మీదుగా నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం బికె లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపనం చేయడం జరిగింది అనంతరం లక్ష్మాపూర్ గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ శంకుస్థాపన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు సోమ్లా నాయక్ కార్యదర్శి జయరాం లక్ష్మీ చెన్నకేశవ ఆలయం కమిటీ అధ్యక్షులు మోటమర్రి రామచంద్రయ్య గ్రామస్తులు పాల్గొన్నారు అనంతరం కొత్తపల్లి గ్రామంలో గల చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో ధనుర్మాస ప్రవచన కార్యక్రమాలు జయం జరిగింది చెన్నకేశవస్వామి ఆలయం పునర్నిర్మాణం కోసం మంగళ శాసనాలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొనడం జరిగింది అనంతరం వంగురోనిపల్లి పల్లి గ్రామంలో గల సీతారామచంద్రస్వామి ఆలయం దర్శించి ధనుర్మాస ప్రవచనాలు చేస్తూ శ్రీరాముడి దైవాన్ని ఆలయాల ఆవశ్యకత ను గ్రామస్తులకు చెప్పడం జరిగింది భజన మండలి ప్రాధాన్యతను పై వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వికాస తరంగిణి శివప్రసాద్ గోపాల్ కిన్నెర పాండు చారకొండ వెంకటేష్ కొండల్ స్వామి శివరాం కళ్యాణ్ తులసి రామ్ గురుస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది రేపు స్వామీజీ మద్దిమడుగు మారేడు పదరా మండలంలో పర్యటన ఉంటుంది అని చెప్పడం జరిగింది.

## విద్యార్థినీ విద్యార్థుల ఆత్మస్థైర్యం వ్యక్తిత్వం కోసం భరోసా కేంద్రం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళ భద్రతా విభాగం తెలంగాణ వారి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా భరోసా కేంద్రం నుండి బాలబాలికల మోటివేట్ చేయడానికి జిల్లా సూపెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు భరోసా కేంద్రం సభ్యులు శిరీష,కవిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలు అబ్బాయిలకు లైంగిక నేరాల నుండి %ట% పిల్లలను రక్షించడానికి కృషి చేసే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ గురించి ముఖ్యంగా తెలిపి ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి అన్నారు. తెలియని వ్యక్తులతో మాట్లాడకూడదని ఏ ఇబ్బంది ఉన్న కుటుంబ సభ్యులతో తెల్పి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పాఠశాల కళాశాల ప్రాంగణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఆత్మస్థైర్యం ,వ్యక్తిత్వం కోసం భరోసా కేంద్రం అండగా ఉంటుందని శిరీష విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గౌరీశంకర్, అధ్యక్షత వహించగా ప్రతాప్, సుధాకర్, సంపత్ కుమార్ ,జయరాజు, ఉమాదేవి, మల్లీశ్వరి, రాజ్యలక్ష్మి, యువరాజు, రాజేందర్, జగదీశ్వర చారి, శ్రీకాంత్ రెడ్డి ,రంజిత్ కుమార్, పాల్గొన్నారు.

## సాగు నీరు కొరకై ,రైతు పడే కష్టాలకు చలించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

### - 24 గంటలలోపు 100 ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన ఎమ్మెల్యే

### - ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,రైతులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ టౌన్‌లోని రైతులు కొన్ని సంవత్సరాల నుండి 63 ట్రాన్స్ఫారం ఓవర్ లోడ్‌తో కాలిపోతుండడంతో పంట పొలాలకు, సాగునీరు అందక చాలా కష్టాలు,అవస్థలు పడుతున్న రైతు కష్టాలకు చలించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి 24 గంటలలోపు 100 ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూశారు. రైతుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని కొనియాడారు. ట్రాన్స్ఫార్మర్ కు సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, మిడ్జిల్ ఎంపిటిసి మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు, డిష్ బాల్ రెడ్డి, ఎడ్ల శంకర్, జహంగీర్, రామ్ గౌడ్ ,కోట్ల పర్వతాలు ,ఉస్మాన్ కు గ్రామ ప్రజలు ,రైతులు ,యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేసిన అర్చకులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వనపర్తి జిల్లా స్వధర్మ ధూప దీప అర్షకుల సంఘం ప్రతినిధులు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు.మంగళవారం హైదరాబాదులోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రగతి భవన్లో భవన్ లో చిన్నారెడ్డి ని కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్చకులు వివరించారు.ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అర్చకుల సంక్షేమం కోసం దూప దీప నైవేద్యం పథకాన్ని అమలు చేశారని, ఈ పథకం ద్వారా అందుతున్న వేతనాలను ప్రస్తుత కాలానికి అనుగుణంగా పెరిగిన ధరలకు ధరలను దృష్టిలో ఉంచుకొని కొంత పెంచాలని అర్చక ప్రతినిధులు చిన్నారెడ్డి ని కోరారు.ఆర్థికంగా వెనుకబడిన తమకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రాలతో చిన్నారెడ్డి కి ఆశీర్వచనాలు అందజేశారు.చిన్నారెడ్డి ని కలిసిన వారిలో వనపర్తి జిల్లా స్వధర్మ ధూప దీప అర్చకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శఠగోపం శ్రీనివాస చార్యులు, ఉపాధ్యక్షుడు శశాంక శర్మ, కార్యదర్శి బాలకృష్ణమ చార్యులు, నాయకులు బుచ్చి లింగం, అనంత రాములు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ నిరసన

### - అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మాధవరం హనుమంతరావు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిని జైళ్లలో నిర్బంధించడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల పురవీధుల గుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మాధవరం హనుమంతరావు, సుందర్ రెడ్డి కే లక్ష్మారెడ్డి, బి రాములు, బి నరసింహ, మాజీ ఎంపీటీసీ ఆర్ రమేష్, జి మాధవరెడ్డి సత్యం, విష్ణు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలపై అప్రమత్తత అవసరం




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం ఎంవీఎస్ కళాశాలలోని కామర్స్ మరియు మేనేజ్మెంట్ విభాగ ఆధ్వర్యంలో వినియో గదారుల వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి అధ్యక్షత వహించారు. ప్రతి వినియోగదారుడు నిజజీవితంలో వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా జిల్లా వినియోగదారుల సహకార విభాగం కన్వీనర్ బాల్ లింగయ్య పాల్గొని వినియోగదారుల హక్కుల గురించి మరియు వినియోగదారుల రక్షణ చట్టము అమలు గురించి వివరించారు. డాక్టర్ విజయ్ కుమార్ ప్రిన్సిపాల్ బీజేఆర్ కాలేజ్ వారు పాల్గొని వినియోగదారులు ఏరకంగా తమ ఫిర్యాదును ఆన్లైన్లో సమర్పించవచ్చో వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.కృష్ణమూర్తి,కామర్స్ విభాగ అధిపతి డాక్టర్ కె.మంజుల, డాక్టర్ ఎల్ వినోద్ కుమార్, అటానమస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సత్యనారాయణ గౌడ్, కామర్స్ విభాగ అధ్యాపకులు మరియు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను ఈ వారంలో నిర్వహిస్తామన్నారు.

## జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోనెల ఆనంద్

### - జిల్లా ప్రధానకార్యదర్శిగా పత్తి మహేందర్ నియామకం



**పాలమూరు మేజర్ న్యూస్:** జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి సూచన మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా హన్వాడ మండల కేంద్రానికి చెందిన గోనెల ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా కేంద్రంలోని బోయపల్లికి చెందిన పత్తి మహేందర్ లను రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియమించారు. మంగళవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో పిల్లి సుధాకర్ బ్యాగరి వెంకటస్వామి మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం కృషి చేయాలని, అంబేద్కర్ పూలే ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ నిబద్ధతతో జాతి అభివృద్ధి కోసం ఐక్యత కోసం పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్,రాష్ట్ర నాయకులు వినోద్ పాల్గొన్నారు.

# శ్యామల గళం సామాజిక చైతన్య తుఫాను

### - తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్

### - వీరుల త్యాగానివో అమరుల రాగానివో పాట ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** సామాజిక చైతన్య పాటల తుఫాను గాయని శ్యామల గళం కలానివని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల గద్దర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన గాయని శ్యామల స్వీయ రచన, గానంతో రూపొందించిన "వీరుల త్యాగానివో అమరులరాగానివో" ఓ పాటమ్మ అనే ప్రత్యేక పాట వీడియోను మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ సాంస్కృతిక సారధి కార్యాలయంలో ప్రజా యుద్ధనౌక కుమార్తె,సాంస్కృతిక సారధి చైర్ పర్సన్స్ డాక్టర్ జి.వి. వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెన్నెల గద్దర్ మాట్లాడుతూ శ్యామల పాట రచనలు,గానం అసమానతల సమాజాన్ని తట్టిలేపేలా ఉన్నాయని అభినందించారు. ప్రతి సందర్భంలోనూ తనదైన శైలిలో పాటలు సమాజానికి అందిస్తున్నారని చెప్పారు. సామాజిక కోణంలో విప్లవ భావజాలాన్ని జోడిస్తూ ఆలోచింపజేసే చక్కటి పాటలతో ప్రజల మన్ననలు పొందుతుందని కొనియాడారు. తన రచన గానంతో పాలమూరు జిల్లా విమలక్కగా ఎదుగుతుందన్నారు. శ్యామల గళాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. గత పాలకుల వివక్ష పాలనలో కళా రంగం తీవ్రమైన సంక్షోభంలోకి వెళ్లిందని, తెలంగాణ కోసం ఉద్యమించిన గద్దరు లాంటి అనేక మంది కళాకారులను అవమానపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల అండగా నిలబడుతుందన్నారు.కవులు కళాకారుల సహకారంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న,గాయని రేలా రేలా గంగా,జానపదా గాయకుడు డాక్టర్ లింగం శ్రీనివాస్, సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే.విజయ రాములు, గాయని శ్యామల, మహబూబ్ నగర్ జిల్లా ఏఐటీయూసీ నేత పి.సురేష్,నాగేశ్వరి, రేణుక, చెన్నమ్మ,రామచందర్,మల్లేష్ యాదవ్,మీసాల ఎల్లెష్,బాలయ్య, నవదీప్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### - మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 28 29 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభలను విజయవంతం చేయండి,, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ఒ%ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగింది, ఈ సమావేశం ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ సిబ్బందిని అడుగడుగున వివక్షతకు గురవుతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి కార్మికులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. దాన సంస్కారాల ఖర్చులకోసం 30 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ , ఈపీఎఫ్, అందరికీ అమలు చేయాలన్నారు. పెరుగుతున్న జనాభాకు కనుగుణంగా కార్మికులను అన్ని విభాగాల్లో పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఏఐటీయూసీ జిల్ల, ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శిచినపాగా శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కపిలవాయి గోబీ చారి, కురుమయ్య, సి విజయ్ కుమార్ ఎండి కాజా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను ఓర్వలేకే తప్పుడు ప్రచారం



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రజా పాలనను చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు అక్కసు వెళ్ళగకుతున్నారని గండీడ్, మహమ్మదాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కె.ఎం. నారాయణ అన్నారు. మంగళవారం వెన్నచేడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్ల రైతులను బిఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టించి వారిని జైలు పాలు చేశారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి 20 లక్షల రూపాయలతో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ప్రభుత్వమే వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురి అవుతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల పట్ల కఠినంగా ప్రవర్తించిన ఘటన మర్చిపోయార అని అన్నారు.బీఆర్ఎస్ నేతలు లగచర్ల రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించి రైతులను జైలు పాలు చేయడమే కాక ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతల తీరు మార్చుకోవాలని లేని పక్షాన బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందిఅని అన్నారు.దళిత బంధు ఇస్తామని దళితులను మోసం చేసి వారి నుండి లక్షల కొద్ది దండుకొని అమాయకపు ప్రజలను మోసం చేశారని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,బీసీ బందు ఇప్పిస్తామని లబ్ధిదారుల నుండి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలలో రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు,సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు,ఉచిత కరెంటు వంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని,త్వరలోనే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మరియు రేషన్ కార్డులను,రైతు భరోసాను అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గండీడ్, మహమ్మదాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కే.ఎం. నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, ఎస్టి సెల్ అధ్యక్షులు కొట్య నాయక్,వెంకట్ రామ్ రెడ్డి,ఆశి రెడ్డి,చిన్నయ్య,మోహన్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి తేజ రెడ్డి, పులిందర్ రెడ్డి,చెన్నయ్య లక్ష్మీకాంత్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,టిక్యా నాయక్,దస్తయ్య, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు ఆరోపణలు చేయొద్దు : దేవరకద్ర కాంగ్రెస్ మండల నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర కాంగ్రెస్ మండల నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైనది కాదు అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఏర్పట్ చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ విషయంలో కొన్ని ఇతర అంశాలపై, నిన్న బిజెపి నాయకులు మాట్లాడడం జరిగింది.అని. దానికి సంబంధించి ప్రజలకు నిజానిజాలు తెలియపరచడానికి ఈ.సమావేశం నిర్వహించామన్నారు. దానిలో భాగంగా మొదటగా మునిసిపాలిటీ విషయం కొస్తే, గతంలో అధికారంలో ఉన్నప్పుడే తీర్మానం ఇచ్చారన్న విషయం మర్చిపోయారు. అంతేకాకుండా మున్సిపాలిటీ అయితే రియల్ ఎస్టేట్ రంగం నష్టపోతుందని, మరియు అన్ని పన్నులు పెరుగుతాయి అన్నారు. దానిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. దేవరకద్ర మున్సిపాలిటీ అయితే రియల్ ఎస్టేట్ రంగంతోపాటు, దేవరకద్ర అభివృద్ధి చెందడంతో పాటు, మున్సిపాలిటీకి నిధులు కూడా ఎక్కువగా వచ్చి అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్ఓబి విషయానికి వస్తే, దానిలో కాంగ్రెస్ పాత్ర ఏమీ లేదు. గత ప్రభుత్వం తప్పిదారి వల్లే దేవరకద్ర పట్టణం రెండుగా చీలిపోయిందన్నారు. పట్టణ ప్రజలపై అంత ప్రేమ, అభిమానం ఉంటే, మరి ఆర్ఓబి నిర్మాణం జరిగే సమయంలో మీరు ప్రయత్నం చేసి ఉంటే బాగుండేది అని అన్నారు. సర్వీస్ రోడ్ విషయంలో కూడా గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఉన్నాయి. వీరప్పయ్య దేవస్థానం కాంప్లెక్స్ విషయానికి వస్తే, గత ప్రభుత్వం, మరియు అప్పటి గుడి చైర్మన్ వల్లే అప్పటి గుడి షాపింగ్ కాంప్లెక్స్ పనులు నిధానంగా జరిగాయి. మేము అధికారంలోకి రాగానే దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడించి, కరెంటు మీటర్లు కూడా పెట్టడం జరిగిందని తెలిపారు. అతి త్వరలోనే వాటిని ప్రారంభోత్సవం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దేవరకద్ర పట్టణానికి జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎమ్మెల్యే జిఎంఆర్, దక్షిణ మధ్య రైల్వే జిఎం కు వినతి పత్రం ఇవ్వడంతో ఆయన స్పందించి, సబ్ వే ఏర్పాటు కు త్వరలోనే చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పారూఖ్ అలీ, నాయకులు కొండ అంజన్ కుమార్ రెడ్డి, కొండ గోవర్ధన్ రెడ్డి, ఆది హనుమంత్ రెడ్డి, వీరప్పయ్య చైర్మన్ నరసింహారెడ్డి,నర్వ శ్రీనివాసరెడ్డి, బి. రాములు, నరసింహ, జవహర్, కిరణ్ కుమార్ రెడ్డి, వర్మ ముదిరాజ్, రామస్వామి, శ్రీనివాస్ సాగర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డీఈఓ



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నిన్న మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను మహబూబ్ నగర్ డీఈవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ నాగ్యా నాయక్ తో సందర్శించారు. పాఠశాల, కళాశాలలోని అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించి,విద్యార్థినీల చదువు ఎలా ఉందని ఆరా తీశారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీకేమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని,కష్టపడి బాగా చదువుకోవాలని,విద్యార్థినీలకు కొత్త దుప్పట్లు పంపిణీ చేశారు,బాగా చదువుకున్న వారికి ల్యాప్ ట్యాబ్ లు కూడా ఇస్తామని అన్నారు.విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## పోగొట్టుకున్న ఫోను బాధితునికి అప్పగింత
## సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానం గుర్తింపు




**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జక్కల కురుమయ్య తను పోగొట్టుకున్న ఫోను సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితుని కి అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు గ్రామానికి చెందిన జక్కల కురుమయ్య సెప్టెంబర్ 20వ తేదీన తన 20 వేల విలువగల మొబైల్ సెల ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తూ సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెల్ఫోన్ గుర్తించి మంగళవారం నాడు బాధితులకి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు ఎవరైనా సరే సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే సి ఈ ఐ ఆర్ పరిజ్ఞానంతో గుర్తించవచ్చునని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై వివరించారు.

## అమరచింతలో వాహనాల తనిఖీ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందర ఉన్న ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలను మంగళవారం పోలీసులు తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులకు లైసెన్స్, హెల్మెట్ లేని వాహనాలను పోలీసు బృందం తనిఖీ నిర్వహించారు. పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఎస్సై సురేష్ ఆదేశాల మేరకు పట్టణంలోని అయ్యప్ప దేవాలయ సమీపంలో ప్రధాన రహదారిపై పోలీసులు ద్విచక్ర వాహనాలను ఆపి హెల్మెట్ వాహనాల లైసెన్స్ నెంబర్ ప్లేట్లు తదితర వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, నిబంధనాలను అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## యాజమాన్యం నిర్లక్ష్యం విద్యార్థి లోహిత్ రెడ్డి ఆత్మహత్య



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని శానాయిపల్లి గ్రామనికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మల్లా రెడ్డి(మధుసూదన్ రెడ్డి ), కుమారుడు లోహిత్ రెడ్డి (12) హాయత్ నగరంలోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్నాడు.సోమవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సోమవారం క్లాస్ రూమ్ లో లోహిత్ రెడ్డిని తోటి విద్యార్థితో టీచర్ కొట్టించడం ద్వారా తోటి విద్యార్థుల ముందు అవమానం జరిగిందని తీవ్ర మనస్థాపానికి గురై, సాయంత్రం స్టడీ అవర్ సమయంలో విశ్రాంతి తీసుకునే హాస్టల్ రూమ్ కివెళ్లి ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడని, రూమ్ కు వచ్చిన మిగతా విద్యార్థులు విషయం సిబ్బంది కీ తెలుపగ వెంటనే లోహిత్ ను స్థానిక ఆస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందిడని అన్నారు.కానీ యాజమాన్యం నిర్లక్ష్యం వైఖరి తో వ్యవరించి విషయం తండ్రి మల్లా రెడ్డి కీ అర్ధరాత్రి తరువాత తెలుపగ, తెలిసిన తల్లిదండ్రులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారని కొడుకు మృతి చెంది ఉండడం చూసి కన్నీరుమున్నీరగా విలపించారు,అయినా పాఠశాల యాజమాన్యం ఉదయం వరకు కూడా ఎవరు అందుబాటులో రాకుండా పోలీస్ వారిచే మల్లా రెడ్డి కుటుంబ సభ్యులను, బంధువులను పలు ఇబ్బందులు గురించేశారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడే వారు క్లాస్ టీచర్ మందలించడమే కాకుండా తోటి విద్యార్థుల ముందు అవమానపరిచినందుకు చనిపోయాడని కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారని, దానికి స్పందించి నా హయత్నగర్ సి ఐ పాఠశాల నిర్లక్ష్యం పై కేసు నమోదు చేయడంతో లోహిత్ మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మల్లా రెడ్డి, లోకమత దంపతులకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఉన్న ఒక్క కుమారుడు ఇలా మృతి చెందడం తో వారి బాధ వర్ణానాతితం, వారిని ఓదార్చడం కష్ట తరంగా మారింది అని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఇటువంటి సంఘటన లు జరగకుండా పాఠశాల యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలి అని కుటుంబ సభ్యులు కోరారు.

## బిజెపి బలోపేతంకై కృషి చేయాలి
## బిజెపి జిల్లా నాయకులు మేర్వ రాజు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయుటకు బూత్ స్థాయి కమిటీ నాయకులు అందరూ కృషి చేయాలని బిజెపి జిల్లా నాయకులు మేర్వరాజు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 225 బూతు కమిటీ ని ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని భూతులలో బిజెపి కమిటీలను త్వరగా వేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. రాబోవు స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలందరూ సైనికుల పని చేయాలని మేర్వరాజు కోరారు. 225 బూతు అధ్యక్షుడిగా క్యామ కుమార్, కార్యదర్శిగా ఎం శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు తోకలి శ్రీనివాస్, వి. పాండు, హమాలి రవి, హమాలి వెంకటేష్, రాకేష్ శెట్టి, ఎం. హరీష్, దేవర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్ రాష్ట్ర బస్సు జాతను జయప్రదం చేయాలి
## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్. రమేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఆశ ఆశ వర్కర్ల యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న వనపర్తి లో జరుగు రాష్ట్ర బస్సు జాతను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో ఆత్మకూరు, అమరచింత మండలాల ఆశా వర్కర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్ లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాల చట్టం ప్రకారం 18 వేలు రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవ్స్,మెటర్నటి సెలవులు ప్రభుత్వ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 23న వనపర్తి జిల్లా కేంద్రంలో ఆశల రాష్ట్ర బస్సు జాతలో ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సంఘం జిల్లా నాయకురాలు శాంతమ్మ, సంధ్య, సుజాత, రాజేశ్వరి, రషీద, శ్యామల, అరుణ, జయరాణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో భేటీ బచావో- బేటి పడావో
## పై అవగాహన సదస్సు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో రేవల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భేటీ బచావో– బేటి పడావో పై పాఠశాల విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. సఖి కేంద్రం సిబ్బంది శ్రీవాణి మాట్లాడుతూ మహిళా పనిచేసే చోట లైంగిక వేధింపులు, తదితర చట్టాలు, సఖి కేంద్రం సేవలు, గృహింస చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిది గా పాల్గొన్న ఎస్ఐ రాము మాట్లాడుతూ విద్యార్థులకు ఫోన్లలో ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దు అన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడొద్దని, బాలికలు, మహిళల పట్ల ఎవరు అమర్యాదగా ప్రవర్తించవద్దని, ఎవరన్నా అలాంటి పనులు చస్తే ఉపాధ్యాయులకు, పెద్దలకు, పోలీస్ వారికి గాని తెలియజేయండి అని అన్నారు. వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాము చెప్పారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నంత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, నకిలీ ఫోన్ కాల్స్, మోసపూరిత లింకులు, ఓటిపిలు వంటి నేరాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, రామకృష్ణ బలరాం, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్య లను పరిష్కరించండి
## అసెంబ్లీ ముట్టడి చేసిన కార్మికులు

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమ్మె ధర్నా రాస్తారోకో. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా నేడు దేవరకద్ర మండల కేంద్రం నుండి పంచాయతీ కార్మికులు అసెంబ్లీ ముట్టడి చేసి ధర్నాలో పాల్గొన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ నెలకు. 25 వేతనం. ప్రమాద బీమా 10.లక్షల. ఇన్సూరెన్స్ ఇతర అన్ని సౌకర్యాలను పంచాయతీ కార్మికులకు కల్పించాలంటూ వారు డిమాండ్ తెలిపారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం
### బాలికపై వీధి కుక్క దాడి తీవ్ర గాయం
### మెరుగైన చికిత్స కోసం ఉమ్మడి జిల్లా ఆసుపత్రికి తరలింపు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గద్వాల పట్టణానికి చెందిన ఆరాధ్య ఆరు సంవత్సరాల బాలికను వీధి కుక్క కాటు వేయడంతో తీవ్ర రక్త గాయం అయింది ఈ సంఘటన సంబంధించిన వివరాలు గద్వాల పట్టణానికి చెందిన సారిక శేఖర్ గౌడ్ దంపతులు తన కూతురు తో కలిసి పట్టణంలో రాఘవేంద్ర కాలనీలో ఉన్న తన బంధువుల ఆనంద్ గౌడ్ ఇంటికి రావడం జరిగింది. తల్లిదండ్రులు బందులతో ఇంట్లో మాట్లాడుతుండగా చిన్నారి బాలిక ఇంటి ముందల ఉన్న వాకిట్లో ఆటాడుకుంటుండగా అటువైపు వచ్చిన వీధి కుక్క ఒక్కసారిగా బాలికపై దాడి చేసి కరవడం తో ఆ పాప ఎడమ కాలుకు తీవ్ర రక్త గాయం కావడంతో కాలనీవాసులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు అనంతరం మెరుగైన చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు. విన్నవించిన పట్టించుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కాలనీవాసులు వాపోయారు. ఇకనుండి అయినా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని వీధి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని కాలానివాసులు కోరారు.

## మాల సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 19న అసెంబ్లీ ముట్టడి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నిన్న మండల కేంద్రంలో,ఈనెల19న మాల సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిస్తున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కావలి రమేష్,రాష్ట్రకోశాధికారి కావాలి హనుమంతు పిలుపునిచ్చారు.మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ మండలాలు,గ్రామాల నుండి మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని,మొన్న జరిగిన మాదిగల గ్లోబల్ సదస్సులో రేవంత్ రెడ్డి హాజరై వారంలో వర్గీకరణ చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో ధర్పల్లి కావలి కావలి రాములు,మాల మహానాడు జిల్లా యూత్ ప్రెసిడెంట్ బ్యానర్ శేఖర్,మాల మహానాడు మండల అధ్యక్షులు బ్యాగారీ రమేష్,శాలయ,రాములు,చౌదూరు వెంకటేష్,అమ్మాపూర్ ఆంజనేయులు, కృష్ణయ్య, ధర్పల్లి వెంకటయ్య,నీరటి రామస్వామి, కేశవులు, గురుకుంట జంగయ్య, ఆంజనేయులు నర్సింలు, సామెల్, రమేష్, కావలి రవి, కావలి వెంకటయ్య, చేన్నయ్య ,ప్రవీణ్, నిరంజన్, శీను, చెన్నకేశవులు, చెన్నయ్య, ఆంజనేయులు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని గుర్రాలింగంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పవన్ 19. సంవత్సరాలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు మాగనూరు ఎస్సై అశోక్ బాబు మంగళవారం తెలిపారు. కుటుంబ సభ్యుల పోలీసుల వివరాల ప్రకారం గురాలింగంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పవన్ సోమవారం మక్తల్ లో జరిగే ఆంజనేయ స్వామి జాతర మహోత్సవానికి వెళుతున్న సమయంలో ఓబులాపూర్ స్టేజ్ 167 వ జాతీయ రహదారిపై లారీ కంటైనర్ ఏపీ 29 టి ఏ 9351 లారీ రోడ్డుపై ఆపి ఉండగా పవన్ కుమార్ బైకుపై మాగనూరు వైపు నుండి మక్తల్ వెళు తూ సమయంలో రోడ్డుపై ఆగిన లారీని వెనుక నుంచి ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే గ్రామానికి చెందిన వ్యక్తులు మక్తల్ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు తెలిపారు. నా కొడుకుకు మృతికి కారణమైన రోడ్డుపై ఆగిన లారీ డ్రైవర్ యజమానులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరరు. మృతిని తల్లి రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాగనూరు ఎస్ఐ తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చేగుంటలో చోటుచేసుకుంది. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చేగుంట గ్రామానికి చెందిన బసవరాజు తండ్రి శివలింగప్ప (49) తన పోలంలోని వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. మృతుడు మద్యం సేవించి ఇంట్లో గోడవ పడుతుండేవాడని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయి మరల తిరిగి వచ్చేవారని సోమవారం ఆరోగ్యం బాగలేదని,మద్యం తాగి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు మృతిడి కొడుకు గణేష్ ఇచ్చిన ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని ఫంక్షన్ హాల్ లో జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి.గోపాలం హాజరై మాట్లాడుతూ... డిఎస్. నకార 1972 నుండి పెన్షనర్స్ సమస్యల కొరకు పోరాటం చేసి, సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా పది సంవత్సరాల తర్వాత ఆనాటి ప్రధాన న్యాయమూర్తి వైవి.చంద్ర చూడు పెన్షనర్స్ కు అనుకూలంగా తీర్పును 1982 డిసెంబర్ 17న ఇవ్వడం జరిగింది . ఆనాటి నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న పెన్షనర్స్ దేశమంతట ఘనంగా పండుగ వాతావరణంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అని ,మక్తల్ నియోజకవర్గంలోని 100 మంది పెన్షనర్స్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ను పెన్షనర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి.భాస్కర్ శాలువా, మెమొంటతో ఘనంగా సన్మానించి అభినందించారు.నాగప్ప, సంజన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బి.గోపాలం, భాస్కర్, సిద్ధి లింగయ్య ,సూర్య ప్రకాష్, అరుణ లను అభినందించారు.అలాగే పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో 20 మంది పేషెంట్స్ కు బ్రెడ్ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, నిర్వహణ కార్యదర్శి సూర్యప్రకాష్, జి.నాగప్ప ,బి. సంజన ,అరుణ, సుజాత, ప్రేమలత ,విద్యావతి ,నర్సమ్మ తులసప్ప, జనార్ధన్, సత్యనారాయణ,రాములు, నర్సప్ప ,మారుతి, తిప్పారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, గవర్నమెంట్ డాక్టర్ ప్రత్యూష, విరూత , నర్సులు సరోజ ,సులోచన, హేమలత ,విజయలక్ష్మి, శశికళ పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న మాజీ సర్పంచ్ సత్యం



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన డాక్టర్ ఆనంద్ మనవడి జన్మదిన వేడుకలకు గద్వాల్ జిల్లా జములమ్మ అమ్మవారిని దర్శించు కొని, జన్మదిన వేడుకలకు హాజరైన అజ్జకొల్లు మాజీ సర్పంచ్ వాకిటి సత్యం ఈ కార్యక్రమం లో నాయకులు సింగల్విండో డైరెక్టర్ కుర్వ నర్సింహులు, రాములుగౌడ్, పరశురాం రెడ్డి, నారాయణ ,జయచందర్ , గుగ్గిళ కృష్ణయ్య, బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళ, తన కూతురు కనిపించకపోవడం పై కేసు నమోదు





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పెద్దూరు గ్రామానికి చెందిన జంగం శ్రీను తండ్రి సింగోటం అదే గ్రామానికి చెందిన జంగం మంజుల, వయస్సు 23 సంవత్సరాలు తో 10 సంవత్సరాల క్రితం వివాహం కాగా వారికి 6 సంవత్సరాల బిందుశ్రీ,అనే పాప కలదు ఇరువురు భార్యాభర్తలు నిన్న కూలి పనికి పోయి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత మంజుల ఎవరితోనో ఫోన్ మాట్లాడుతూ తన భర్తను చూసి పోను కట్ చేయగా అట్టి విషయం భర్త శ్రీను అడగగా నీకెందుకని సమాధానం చెప్పినది. ఆ తర్వాత రాత్రి యధావిధిగా భోజనం చేసి 10 గంటలకు ఇరువురు తమ ఇంట్లో పడుకోగా మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో శ్రీను నిద్రలేచి చూసేసరికి తన భార్య మంజుల,కూతురు బిందుశ్రీ,లు కనిపించకపోయేసరికి ఎంత వెతికినా గాని ఆచూకీ లభించలేదని శ్రీను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుఎస్సై బి నరేష్ తెలిపారు.

# క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద ఉద్యాన పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం

**- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద మామిడి పంట ఎంపిక**

**- మామిడి క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం అవగాహన సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద మామిడి పంట సాగు,సేంద్రీయ ధృవీకరణ, మార్కెటింగ్, ఎగుమతి అంశాలపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆదర్శ రైతులకు నిర్వహిస్తున్న అవగాహన, ఇంటరాక్టివ్ సమావేశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరం లో మామిడి క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద మామిడి తోటల నమోదు, సేంద్రీయ ధృవీకరణ, ఎగుమతి , దేశీయ మార్కెట్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆదర్శ రైతులకు అవగాహన, ఇంటరాక్టివ్ సమావేశం ను ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ మార్కెట్లో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో, కేంద్ర ప్రభుత్వం హార్టికల్చర్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అనే పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఈ పథకం కింద దేశంలో 11 రాష్ట్రాల్లో 12 క్లస్టర్లలో ప్రయోగాత్మకంగా అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు. మన రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ను (ప్రస్తుత మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్, నారాయణపేట ) మామిడి పంటకు ఎంపిక చేసి, ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం ప్రారంభించిందని తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సుమారుగా 17,000 మందికి పైగా రైతులు, 52,912 ఎకరాలలో మామిడి పండ్ల సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు సుమారుగా రూపాయలు 165 కోట్ల బడ్జెట్ తో ప్రసాద్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ను అమలు ఏజె న్సీ గా జాతీయ ఉద్యాన బోర్డు ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. కేంద్ర వాణిజ్య ,పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటైన అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్పర్ట్ డెవలప్మెంట్ అథారిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అర్.పి.నాయుడు మాట్లాడుతూ పొలాల,తోటల రిజిస్ట్రేషన్,జి ఒ ఐ పోర్టల్ లో మామిడి ఎగుమతులకు ఉన్న అవకాశాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంస్థల నుండి వచ్చిన అధికారులు, రాష్ట్రం నుండి మామిడిపండ్ల ఎగుమతులు అనుభవం ఉన్న ఎగుమతిదారులు, తెలంగాణ రాష్ట్ర విత్తన సేంద్రియ సాగు అథారిటీ యొక్క సలహాదారు, సీనియర్ శాస్త్రవేత్త హెడ్, ఫల పరిశోధన కేంద్రం, సంగారెడ్డి వంటి అనుభవజ్ఞులు ఈ కార్యక్రమంలో రైతులకు అవగాహన కలిగించారు.రైతుల సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఉద్యాన శాఖ సయుక్త సంచాలకులు వి . బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె .వేణు గోపాల్ లు పాల్గొన్నారు.ఉద్యాన శాఖ సయుక్త సంచాలకులు వి . బాబు ఆద్వర్యంలో విజయవంతం గా నిర్వహించారు.

## పేద ప్రజలందరికీ ఐదు డిమాండ్స్ అమలు చెసే వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుంది

**- ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పేద,మధ్యతరగతి వర్గాలైన బీసీ,ఎస్సీ,ఎస్టీ%ఢ%ఈబీసీ ప్రజలకు విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు సాధనకై వీరపాగ రామకృష్ణ ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కులో భాగంగా ఉన్న ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం,గౌరవప్రదమైన ఉపాధి,ఒక ఎకరం సాగునీటి భూమి,నాలుగు గదుల ఇల్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మూడున్నర కోట్ల బీసీ ఎస్సీ ఎస్టీ పేద ప్రజలందరికీ, అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మసమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు,ఇప్పటివరకు వివిధ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ గారికి, అన్ని మండల ఎమ్మార్వో గార్లకు వినతి పత్రాలు, జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం,అన్ని మండల కేంద్రాలలో నిరసన ఈ బి సి కార్యక్రమాలు నిర్వహించి ఆనంతరం నాలుగు రోజులపాటు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం కూడా చేయడం జరిగింది,వారి నుండి ఎలాంటి స్పందన రానందున నేడు ఈ యొక్క ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని వివరించారు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ మొండి వైఖరిని నిరసిస్తూ స్పందించకపోతే భవిష్యత్తులో రాష్ట్రాన్ని దిగ్బంధం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులను గేరవు చేస్తామని హెచ్చరించడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రకారం మూడున్నర కోట్ల పేద ప్రజలందరికీ మౌలిక సదుపాయాలైన విద్యా వైద్యం ఉపాధి లేకపోవడం వలన రాష్ట్రంలో కోట్లాదిమంది పేదలుగా నిర్మాణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ ప్రజలందరికీ ప్రధానమైన ఈ ఐదు గ్యారంటీలను కల్పించాలని వుద్ఘాటించడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దతుగా సంఘీభాగంగా విచ్చేసిన బిసి ఫెడరేషన్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు నాగమోని చిన్న రాములు ముదిరాజ్, బి సి ఎఫ్ పట్టణ అధ్యక్షులు వాకిటి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, తోట బాలరాజ్, లోకసత్తా పార్టీ నాయకులు రాజకుమార్ తదితరులు పాల్గొన్నారూ, అలాగే పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ ,ఎల్లస్వామి,ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్, కార్యదర్శి కురుమన్న,ఈశ్వరయ్య సంధ్యారాణి ,మన్యం,రవి, బలరాం, లక్ష్మణ్, కిరణ్,ఈశ్వరయ్య,

## అక్రమ అరెస్టుల తో ఉద్యమాలను ఆపలేరు - టియుసిఐ జిల్లా కార్యదర్శి బి.నరసింహ




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే విడుదల చెయ్యాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి, బి. నరసింహ డిమాండ్ చేశారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేస్తాం జీతాలు పెంచుతామని టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ కావచ్చు జీతాలు పెంచకపోవడం సిగ్గుచేటు అన్నారు ఈరోజు ఇంద్ర పార్క్ ధర్నాకు బయలుదేరిన జిల్లావ్యాప్తంగా కార్మికులను ఎక్కడికి ఎక్కడ అరెస్టులు చేయడం సరికాదన్నారు అరెస్ట్ అయిన కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారుగ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని పెండింగ్ లో ఉన్న రెండు నెలల నుండి ఆరు నెలల వరకు వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు. శాంతియుతంగా ఇంద్ర పార్క్ ధర్నాకు పిలుపునిస్తే గ్రామపంచాయతీ కార్మికులను పర్మిషన్ ఇచ్చినట్లు ఇచ్చి పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకోవడం సరైనది కాదన్నారు కార్మికుల సమస్యల కోసం పోరాటం చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదన్నారు జిల్లా మొత్తంలో అరెస్టు చేసిన గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు అరెస్టు అయిన వారిలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బి నరసింహ, ఆంజనేయులు, కృష్ణ, మల్లేష్, భగవంతు, రాజు, శంకర్, మహదేవ్, శివ నందు, వెంకటేష్, రవి, తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

## నూతన ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలి - టీఎస్ యుటిఎఫ్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయులు నియామకమై రెండు నెలలు పూర్తయిన ఇంకా వేతనాలు మంజూరు చేయలేదని, వెంటనే వేతనాల మంజూరు కి ఉన్న అడ్డంకులను తొలగించి వేతనాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం డీఈవో ప్రవీణ్ కుమార్ కు, జిల్లా ట్రెజరీ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీన నియామక ఉత్తర్వులు జారీచేసి అదే రోజు నుండి వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయకపోవడం సరైనది కాదన్నారు. కొన్ని జిల్లాలలో వేతనాలు మంజూరయ్యాయని, మహబూబ్నగర్ జిల్లాలో 200 పైగా నియామకమైన ఉపాధ్యాయులకు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు.వెంటనే వేతనాలు ఇవ్వాలనీ, ఎయిడెడ్ ఉపాధ్యాయుల నవంబర్ నెల వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ పొంది 24 సంవత్సరాలు పూర్తయిన ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ 22 బి ని అమలుపరుస్తూ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సంపాదిత సెలవుల మంజూరుకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని, గత కొంతకాలంగా డి.ఈ.ఓ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. డి ఈ వో ని కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి వీ భాస్కర్, జిల్లా కార్యదర్శులు అజయ్, హేమంత్ కుమార్, మన్యం, కిష్యా నాయక్, సుదర్శన్, ఖాదరయ్య, జయంతి, మహిళా సబ్ కమిటీ కో కన్వీనర్ కనకమ్మ పాల్గొన్నారు.

# రైతుల అరెస్టును ఖండిస్తూ బీఆర్ఎస్ నిరసన

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన లగచర్ల రైతులను విడుదల చేయాలని, భూములు కోల్పోతున్న లాగా చర్ల రైతుల గోసలు వినతి పత్రం రూపంలో అంబేద్కర్ విగ్రహం కు సమర్పించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకుడు శివరాం రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు లగచెర్ల రైతుల భూములను ఫార్మా కంపెనీ కోసం భూములను లాకుంటే వారికి జీవనోపాధి ఉండదనే భయంతో రైతులు దాడి చేశారు. దీంతో అమాకమైన రైతులను అరెస్టు చేశారని మండిపడ్డారు. తక్షణమే లగచెర్ల రైతులను జైలు నుంచి విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే పార్మా కంపనీ కోసం రైతన్న లను నిరాశ్రాయిలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని. భూమి ఇవ్వనన్న రైతులందరిని అర్దరాత్రి అరెస్టు చేసి బెయిల్ లేకుండా హింసిస్తున్నరాని, వారికి గుండె పోటు వచ్చినా కూడా వైద్యం చేయిస్తా లేరని, బేడీలతో ఆసుపత్రికి తీసుకెళ్లినరు, రైతుల కోసం పోరాడుతున్న మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డిని చల్లపల్లి జైల్లో పెట్టి బెయిల్ రాకుండా హింసిస్తున్నరు అన్నారు. ఇకనైనా అందరిని బేషరతు గా విడుదల చేయాలి లేకుంటే తెలంగాణ ఉద్యమం కంటే కూడా ఉద్యమాన్ని తీవ్రత చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రఘురామ రావు, మాజీ ఎంపీపీ బంకల సేనాపతి, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ సురేష్, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శివరాం రెడ్డి, కార్యదర్శులు రమేష్ యాదవ్, అబ్దుల్ మహమూద్, కృష్ణ రెడ్డి, కో ఆప్షన్ ఖాజా, రాంచంద్రయ్య, అర్జున్ రావు, అబ్బాస్, అల్తాఫ్, వెంకటేష్, బంకల కృష్ణ, పరమేష్, ఖాజా, వనపర్తి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సునీల్ కుమార్ వాల్మీకి, అలీం తదితరులు.

















**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా గోపాలపేట మండలంలో బి ఆర్ ఎస్ నాయకులు నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లగచర్ల రైతులు భూమికోసం పోరాడుతున్న గిరిజన రైతులను అర్థరాత్రి అరెస్టు చేసి హింసిస్తున్నారని వెంటనే విడుదల చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎండి మతిన్ ఎద్దుల గోపాలు మన్యం నాయక్ నాగరాజు కాశీనాథ్ గాజుల శ్రీను మండల నాయకులు ఉన్నారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, హరియానాయక్ బిళ్ళ కంటి రాజు ఆర్ వెంకటయ్య కృష్ణారావు శివకుమార్ లచ్చ గౌడ్ తోళ్ల రవి ఎండి గౌస్ గోపాల్ తదితరులున్నారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** పేద గిరిజన , దళిత రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు శ్రీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర పట్టణంకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు. దేవరకద్ర పట్టణ కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ నుండి పాత గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ గా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి టిఆర్ఎస్ శ్రేణులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసరు. అనంతరం వారు మాట్లాడుతూ. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం.. లూటీ రాజ్యం, రైతులకు బేడీల సిగ్గు సిగ్గు.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి , మాజి పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ , పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు , నాయకులు చల్మా రెడ్డి , కొండా రెడ్డి , సయ్యద్ గౌస్ , కోట్ల భాస్కర్ రెడ్డి , శ్యాం సుందర్ రెడ్డి , గుజ్జుల శ్రీనివాస్ , బల్సుపల్లి శంకర్ ,తిరుపతయ్య , రమేష్ గౌడ్ ,మోహన్ రెడ్డి , శ్రీను , శేఖర్ , నారాయణ , కృష్ణ రెడ్డి , బాల్ రాజు , మజర్ , శాలి ఆంజనేయులు , జగన్ , గిడ్డె రాము మరియు పార్టీ అభిమానులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం మేజర్ న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి ,జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అవమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు బీఆర్ఎస్ మదనాపురం మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్



మదనాపురం ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు,మాజీ సర్పంచులు వంగూరు విజయేందర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ,కురుమూర్తి, %ఖ% కృష్ణ శివ రాములు చిన్న రాములు శివశంకర్,రమేష్,డైరక్టర్ శ్రీనివాసులు,మాజీ డైరెక్టర్లు సత్యం యాదవ్,దేశి వెంకటేష్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,నాగరాజు, మీసాల రాములు వెంకటన్న కార్యకర్తలు, పాల్గొన్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి, జైలులో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అణచివేత విధానాలకు నిరసనగా మంగళవారం అమరచింత మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత పురపాలక చైర్పర్సన్ వి. మంగమ్మ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్ లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తూ మాట్లాడారు. రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశం సారంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే ఆ రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్. ఏ. రాజు, టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం నరేష్ రెడ్డి, నాయకులు అబ్రహం, జింక రవి, బాలరాజు, కో ఆప్షన్ సభ్యులు శాన్వాజ్ ఖాన్, కలాం పాషా, షంషీర్, రఘు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాలు మేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నారాయణ పేట్ పట్టణం లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. ఇట్టికార్యక్రమని కి నారాయణ పేట్ పట్టణ మరియు మండలం బి ఆర్ ఎస్ నాయకులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు ధరూర్ మండలం కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయుడు, అబ్రహం, రవీందర్ నాయుడు,నరేష్ నాయుడు, మహేష్ నాయుడు,రవి నాయుడు, వెంకటన్న, మోహన్ నాయుడు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి మేరకు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం.... లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శ్రీరంగాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం. జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులను గోసపెడుతూ రైతుల భూములను దౌర్జన్యంగా గుంజుకుంటూ. రైతులను జైలు పాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఈ క్రింది డిమాండ్లను సమర్పిస్తూ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. మా భూమి –మా హక్కు. తమ భూమి కోసం పోరాడుతున్న కొడంగల్ లగచర్ల ఫార్మా బాధిత గిరిజన రైతులం ఫార్మా కంపెనీలకోసం మమ్మల్ని నిరాశ్రయుల చేస్తున్న కాంగ్రెస్ పాలన ప్రభుత్వం. భూమి ఇవ్వనన్న మా భర్తలను (రైతులందరిని) అర్ధరాత్రి అరెస్టు చేసి బెయిల్ లేకుండా హింసిస్తున్న నేటి ఇందిరమ్మ పాలన దుర్మార్గం , గుండె పోటు వచ్చినా – బేడీలతో ఆసుపత్రికి తీసుకెళ్లిన పోలీసులు, వదలని కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వ మా కోసం పోరాడుతున్న మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డిని చల్లపల్లి జైల్లో బెయిల్ రాకుండా హింసిస్తున్నరు. మాకు ఫార్మా సిటీ వద్దు.. మా వాళ్లను అందరినీ జైలులో వేసినవ్ కదా! మా భూములు చచ్చినా ఇవ్వం. ఏం చేసుకుంటావో చేసుకోండని లగచర్ల రైతులు ఆడబిడ్డల నిరసన. నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పోయినా, కమీషన్ లగచర్ల కు వచ్చినా మాకు న్యాయం జరుగలే అను వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున రైతులు కార్యకర్తలు పాల్గొని ఈకార్యక్రమాన్నివిజయవంతం చేయడం జరిగింది.

**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ,మాజీ మార్కెట్ చైర్మన్లు పి నరసింహ గౌడ్, రాజేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు చిన్న హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆశిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల లోని పేద గిరిజన,దళిత రైతులపై అక్రమంగా కేసులు పెట్టి ,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో అన్యాయంగా నిర్బందించి,రైతున్నలపై అక్రమంగా రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రభుత్వం అణిచివేత విధానాలను మానుకోవాలని రైతున్నపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎరుకలి మొగులప్ప, జగ్గాలి రాములు, సోంభూపాల్ గౌడ్,నిరంజన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, యం.డి .మన్నాన్, నర్సింహులు,దండు నాగిరెడ్డి, జుట్ల.సాగర్, బండారి ఆనంద్ చిట్యాల ఉమాశంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెగ్యులర్ చేయాలని బోనాల ర్యాలితో నిరసన వ్యక్తం చేస్తూ మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయంలో బోనాలను సమర్పించడం జరిగింది. మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ నిరసనకు మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు కే శ్రీనివాసులు, చంద్రశేఖర్, విష్ణువర్ధన్, యాదగిరి, మోగులయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం : పుర చైర్మన్ సత్యం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పుర చైర్మన్ సత్యం అన్నారు. లగచర్ల రైతులను అరెస్ట్ చేసిన ఘటనపై బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ నాయకులు కల్వకుర్తి పట్టణంలో పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు, అనంతరం సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన అందిస్తుందన్నారు, హామీలకే పరిమితమైంది తప్ప అభివృద్ధి ఎక్కడ జరగడంలేదని ఎద్దేవా చేశారు, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, భోజిరెడ్డి, సైదులు గౌడ్, నాయకులు ఎముక జంగయ్య, బాలయ్య, గోవర్ధన్, మనోహర్ రెడ్డి, పండు గౌడ్, డొక్కలింగం, దారమౌని గణేష్, వట్టపు కిషోర్, ప్రదీప్, తహరలీ, శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఉంటాం

### - మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి



**నవాబు పేట్ మేజర్‌న్యూస్:** నిన్న మంగళవారం నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో మాజీ డీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి,నవాబుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పార్టీ శ్రేణులతో వీరశెట్టిపల్లి, వీరశెట్టిపల్లి తండా,కుమ్మరి గడ్డ తండా, పోనీయనాయక్ తండా, హాజీలపూర్, దాయపంతులపల్లి, నవాబుపేట్, కామరం, పుట్టోనిపల్లి తండా, తిమ్మయ్య పల్లి, పోమాల్, కొత్తకుంట గ్రామాలలో,పర్యటించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత షూస్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ సంవత్సరం జడ్చర్ల నియోజకవర్గంలోని 27,000 మంది విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ చేశామని,వచ్చే సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగ్,వాటర్ బాటిల్స్‌ను అందిస్తామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని,విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని, చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందని,గురువులు బోధించిన విద్యను అభ్యసించి,ఉన్నత స్థాయికి ఎదిగి మీ ఊరుకు మీ మండలానికి, మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను

# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే సీఎం కప్ లక్ష్యం

### - సి.యం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి ప్రశంసా పత్రం పొందిన వారికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో గ్రేస్ మార్కులు కలుపుతాం - రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను సి.యం కప్ క్రీడల ద్వారా గుర్తించి అకాడమీలో అత్యుత్తమ శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ కె.శివసేన రెడ్డి అన్నారు. డిసెంబర్ 17 నుండి 21 వరకు జరుగనున్న జిల్లాస్థాయి సి.యం కప్ క్రీడలను మంగళవారం స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామినస్తాయి, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను అభినందనలు తెలిపారు. సి.యం కప్ ను సద్వినియోగం చేసుకోవాలని సి.యంకప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను అకాడమీలో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. అదేవిధంగా ప్రశంసా పత్రాలకు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో గ్రేస్ మార్కులు ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అందుకే ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, ఓటమి చెందితే అక్కడే ఆగిపోకుండా మరింత పట్టుదలతో పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. అలాంటి క్రీడాకారులకు విజయం తప్పకుండా వరిస్తుందని ఉద్బోధించారు. ఇటీవల ఒలంపిక్ క్రీడల్లో రాణించి దీప్తి, నిఖత్ జరీనా లను గుర్తుచేస్తూ ఉదహరించారు. రాబోయే రోజుల్లో దేశానికి అత్యధికంగా అంతర్జాతీయ క్రీడాకారులు, కోచ్‌లు తెలంగాణ నుండే వచ్చే విధంగా రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సహిస్తామని తెలియజేశారు. వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు అయ్యిందని, అదేవిధంగా 3.5 కోట్ల వ్యయంతో ఒక స్విమ్మింగ్ పూల్, అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ మైదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ డిసెంబర్ 7 నుండి 11 వరకు గ్రామస్థాయి, మండలస్థాయిలో నిర్వహించిన సి.యం కప్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శుభాభినందనలు తెలిపారు. అదే స్ఫూర్తితో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయిలో సైతం గెలుపొంది వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అనేక మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఇటీవల మెస్ చార్జీలు సైతం పెంచడం జరిగిందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకోవడం అదేవిధంగా ఆటల పై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్ , ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం సైతం మాట్లాడి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతకు ముందు స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్, అదనపు కలక్టర్ సి.యం కప్ పతాకాన్ని, వనపర్తి జిల్లా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, తాయిక్వాండో క్రీడలను ప్రారంభించారు.

# తప్పును ప్రశ్నించినందుకు పెనాల్టీ వేసిన ట్రాఫిక్ ఎస్ఐ





**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ద్విచక్ర వాహనాన్ని రాష్గా నడుపుకుంటూ సివిల్ డ్రెస్ లో వెళ్తున్న వ్యక్తిని అలా వెళ్లొద్దని చెప్పినందుకు తనకు 2000 రూపాయల ఫైన్ వేశాడని మొయినుద్దీన్ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇందుకు సంబంధించి బాధితుడి కథనం మేరకు సోమవారం సాయంత్రం నాగర్కర్నూల్ పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో తన ఇంటి ముందు నుంచి వేగంగా వెళుతున్నా వ్యక్తిని అలా వెళ్లొద్దని గతంలో ఇక్కడ రోడ్డు ప్రమాదం జరిగి ఓ బాలుడికి ఫ్రాక్చర్స్ అయ్యారని అన్నందుకు అతను వాహనాన్ని వెనక్కి తిప్పి వచ్చి తనతో దురుసుగా మాట్లాడారని మైనది ఆరోపించారు ఆ వ్యక్తి ట్రాఫిక్ ఎస్ఐ అని తీయలేక సాధారణ వ్యక్తిగా భావించి తాను కూడా అతనితో గట్టిగానే మాట్లాడాలని తానేంటో చూపిస్తానంటూ స్కూటీ పై నుండి దిగి తన వాహనాన్ని ఫోటో తీసుకోవడమే కాక తనను కొట్టడానికి ప్రయత్నించాడని ఆరోపించారు తాను పేదవాడినని వేగంగా వెళ్లొద్దని చెప్పిన నేరానికి రెండు వేల పెనాల్టీ వేస్తే ఇలా చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఈ విషయంలో ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ వివరణ ఇస్తూ తాను డ్యూటీలోనే ఉన్నానని గ్రూప్ టు పరీక్షల సంబంధించిన విధి నిర్వహణలో ఉండగా అటుగా వెళుతున్న తనకు మొయినుద్దీన్ సెల్ ఫోన్ మాట్లాడుతూ కనిపించాడని అలా ఫోన్ మాట్లాడుతూ రోడ్డుపైకి రావద్దని చెప్పడంతో తనతో దురుసుగా మాట్లాడడని అందుకే ఫైన్ వేశానని అన్నాడు ఇది ఎలా ఉండగా రాంనగర్ కాలనీలో ఘటన జరగగా బస్టాండ్ వద్ద అంటూ పెనాల్టీ వేయడానికి ప్రశ్నించగా నాగర్ కర్నూల్ పట్టణంలో అన్ని ప్రాంతాల్లో లొకేషన్ సెలెక్ట్ కాదని బస్టాండ్ మరికొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో మాత్రమే సూచిస్తూ పెనాల్టీ వేయడం జరుగుతుందని వివరణ ఇచ్చాడు సమస్య సద్దుమణిగిందని కూడా ఎస్సై అన్నారు. కొందరు కావాలని అమాయకుడైన మైనుద్దీన్ ను రెచ్చగొడుతున్నారని కూడా ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ ఆరోపించారు. ఇదిలా ఉండగా గతంలో కూడా ఈఎస్ఐపై అనేక ఆరోపణలు వచ్చాయి రోడ్డు పక్కన వాహనం దిగి డోర్ మూసే లోగానే ఫోటో తీసి వేల రూపాయలు పెనాల్టీ వేస్తున్నాడన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి .ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తాడన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

## నూతన ట్రాన్స్ ఫారం,విద్యుత్ లైన్ నిధులు మంజూరు కై ఉపముఖ్యమంత్రి వినతి



**మక్తల్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని మక్తల్‌టౌన్, మండలం, అమరచింత, ఆత్మకూరు మండలాల్లో విద్యుత్ అంతరాయం కల్గకుండా కావలసిన సదుపాయాల అంశంపై బడ్జెట్ కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి వినతి పత్రం అందజేశారు. మక్తల్ నియోజకవర్గం కేంద్రంతో పాటు మక్తల్, అమరచింత, ఆత్మకూరు మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా, రైతులకు వ్యవసాయం కొరకు నూతన ట్రాన్స్ఫారం, విద్యుత్ లైన్ వైర్లు, కరెంటు స్తంభాల కొరకు దాదాపుగా 19కోట్ల బడ్జెట్ కేటాయించాలని మంగళవారము అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి కోరారు. మక్తల్ టౌన్‌లో ప్రత్యేకంగా విద్యుత్ అంతరాయం లేకుండా టౌన్ 3 ఫీడర్ మంజూరు కొరకు నిధులు కేటాయించమని ఎమ్మెల్యే కోరారు. విద్యుత్ అంతరాయం కలగకుండా సామాన్య ప్రజలకు, రైతన్నలకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు. వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757